'ఫాసిజాన్ని' గడగడలాడించింది 'ఎర్రజెండా'

- 'ఫాసిజంపై ప్రజాసైన్యం విజయ స్ఫూర్తి' సభలో ఎంఎ బేబి
- తిరుపతి పురవీధుల్లో భారీ ప్రదర్శన

సభలో మాట్లాడుతున్న పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుపతి సిటి

'ఎనభై ఏళ్ల క్రితం ప్రపంచం మొత్తాన్ని ఆక్రమించాలని ఫాసిజం ప్రయత్నిస్తే, రష్యా రక్షకుడు స్టాలిన్ నాయకత్వంలో 2 కోట్ల 60 లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేసి ఫాసిజాన్ని గడగడలాడించింది ఎర్రజెండా' అని సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి అన్నారు. సిపిఎం 24వ మహాసభ దేశ సమైక్యత కోసం , ప్రజల హక్కుల కోసం పోరాడాలని తీర్మానించిందని, దేశ ప్రజలందర్నీ కుల, మతాలకు అతీతంగా ఒకతాటిపై నిలబెట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాపై ఉందన్నారు. 'ఫాసిజంపై ప్రజాసైన్యం విజయ స్ఫూర్తి'కి చిహ్నంగా రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో తిరుపతి వేదికగా గురువారం సాయంత్రం కచ్చపి ఆడిటోరియంలో బహిరంగసభ జరిగింది. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధ్యక్షత వహించారు. ఎంఎ బేబి ఫాసిజంపై రష్యా వీరోచిత పోరాటాన్ని ఆంగ్లంలో వివరించారు.

పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు మాట్లాడుతూ ఫాసిజం తొలుత కమ్యూనిస్టులను నాశనం చేయాలనుకుంటుందని, హిట్లరు పార్లమెంట్‌ను తగలబెట్టి ఆ నెపాన్ని కమ్యూనిస్టులపై రుద్ది వారిని జైలు పాలు చేశారని, అయినా బెదరకుండా పాసిజంకు వ్యతిరేకంగా ఎర్రసైన్యం ప్రాణాలొడ్డి ఎదుర్కొందన్నారు. వారి త్యాగఫలితమే ప్రపంచ శాంతి అని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఇదే పునారవృతం అవుతోందని, దేశంలో ప్రజాసంక్షేమం కరువైందన్నారు. లేబర్‌కోడ్ వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను తెచ్చి ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారని విమర్శించారు. దీన్ని ప్రతిఘటిస్తున్నది కూడా కమ్యూనిస్టులే అన్నారు. బిజెపి దేశంలో హిందువులు కానివారిని తరిమికొట్టాలని అంటుందని, ఉదారవాదం కూడా ఫాసిజంకు పనికిరాదన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పి4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన చేస్తామని చెబుతున్నారని, కానీ ఇది వాస్తవదూరంగా ఉందన్నారు. అందుకు నిదర్శనం ఇటీవల మెగా కంపెనీ గుంటూరులో ఆరు కుటుంబాలను దత్తతకు తీసుకుందని, పోలవరం నిర్మాణం చేస్తున్న అదే కంపెనీ అక్కడ కార్మికులకు కనీసం వేతనాలు ఇవ్వడం లేదని, ఇలాంటి వారు పేదలను ఎలా ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న అభివృద్ధి మంత్రంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండు చేశారు. కౌలు రైతులకు నష్ట పరిహారం లేదని, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఎనుగుల దాడి నుంచి రక్షణ లేదని, ప్రజారక్షకుడని చెప్పుకుంటున్న పవన్‌కల్యాన్‌కు ఇవి పట్టవా అని ప్రశ్నించారు. అప్పటికి, ఇప్పటికి ఈ రాష్ట్రంలో సిపిఎం ఒకటే రాజకీయ ప్రత్యామ్నాయం అని అన్నారు. కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి మాట్లాడుతూ బిజెపి అబద్దాలతోనే అధికారంలోకి వచ్చిందని, ప్రజలను ఊహల్లో పెట్టి పరిపాలిస్తుందని ధ్వజమెత్తారు. ఉగ్రదాడిలో బాధితులు తమను కాపాడిని ముస్లీంలను కొనియాడితే వారి వ్యక్తత్వాన్ని కించపరిచేలా దుషించడం సరైనది కాదన్నారు. కులంతర వివాహం చేసుకుందని తిరుపతి జిల్లాలో ఓ తల్లి తన కూతుర్ని చంపి, పాతిపెట్టిందని, జిల్లా వాసైన సిఎం చంద్రబాబు కనీసం దాన్ని ఖండించకపోవడం దారుణమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులను కేటాయిస్తుంటే అడుగడుగునా బిజెపి అడ్డుకుంటోందన్నారు. టిటిడిలో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అందడం లేదన్నారు. ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర కమిటి సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, అంగేరి పుల్లయ్య, జనార్థన్, టి.సుబ్రమణ్యం, నాయకులు సాయిలక్ష్మి, జయచంద్ర, ఆర్.లక్ష్మి, వేణుగోపాల్, మాధవ్, హరినాథ్, వెంకటేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి

జిల్లా కార్యదర్శి వి. నాగరాజు

బహిరంగ సభకు హాజరైన కార్యకర్తలు, నాయకులు

జులై నుంచి అర్హులందరికీ పెన్షన్లు

- రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం
- సత్యవేడు నియోజకవర్గ కార్యకర్తలతో నారా లోకేష్

పింఛన్ ఇవ్వలేదని లోకేష్ దృష్టికి తీసుకొస్తున్న వికలాంగుడు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, సత్యవేడు

రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబుకు అండగా నిలిచేందుకు కలసికట్టుగా పనిచేయాలని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. జులై నుంచి అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని, వచ్చే రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. శత్రువులపై పోరాటానికి ప్రధాని ఏ నిర్ణయం తీసుకున్నా అండగా నిలుస్తామని చెప్పారు. సత్యవేడు నియోజకవర్గటిడిపి కార్యకర్తలు, నేతలతో సంత ప్రాంగణంలో సమన్వయ సమావేశం రెండు రోజు గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ శత్రువులపై పోరాటానికి ప్రధాని నరేంద్రమోదీ ఏ నిర్ణయం తీసుకున్నా అండగా నిలుస్తామన్నారు. పహల్గాంలోకి ప్రవేశించిన ఉగ్రవాదులు అమాయక ప్రజలను నిర్దాక్షణ్యంగా పొట్టన పెట్టుకున్నారు. మోదీ తీసుకునే ఏ నిర్ణయమైనా అండగా ఉంటామన్నారు. వంద పాకిస్తాన్‌లు వచ్చినా మన దగ్గర మిసైల్ ఉందని, ఆ మిసైల్ పేరే ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు. భారతీయులను చంపిన వారిని వదిలిపెట్టకూడదనే లక్ష్యంతో పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సైనికులు మన కోసం పోరాడుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జోన్ ఇంఛార్జ్ దీపక్ రెడ్డి, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్, పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, బాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపతి బాబు పాల్గొన్నారు.

నాయుడు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న తన 20 ఏళ్ల కుమారుడికి పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని సత్యవేడు మండలం అప్పయ్యపాళెం గ్రామానికి చెందిన ఎస్.వెంకటేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆధార్ సమస్యలతో ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని, అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం పేరుతో తనవద్ద ఈ.గోపాలకృష్ణ, ఈ.ధనశేఖర్ రూ.3లక్షలు వసూలు చేసి మోసం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని సత్యవేడుకు చెందిన కె.వెంకటేశులు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అభినందనలు

తమ అద్భుత ప్రతిభతో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను నారా లోకేష్ అభినందించారు. సత్యవేడులో ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మంగళపల్లి జడ్పీ హైస్కూల్‌కు చెందిన హేమ, పునీత్ సాయి, లహరి, రేవతి అనే విద్యార్థులు "పై (జూ) " వాల్యూను ఒక్కొక్కరు 1000 డెసిమెల్స్ ను చూడకుండా చెప్పి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా మంత్రి నారా లోకేష్ సత్యవేడు పర్యటనలో రెండో రోజు ఉదయం సంత ప్రాంగనంలో 62వ ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం తలారివెట్ట గ్రామంలో తాను 2021లో కొనుగోలు చేసిన 2.22 ఎకరాల భూమిని నిషేధిత జాబితా అయిన 22-ఏ లిస్ట్ లో చేర్చారని, విచారించి తన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని బుచ్చినాయుడు కండ్రిగకు చెందిన హరిప్రసాద్

లోకేష్ ను కలిసిన నాగమల్లి

శ్రీకాళహస్తి: రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబును మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. యువతకు ఉపాధి కల్పించడంలో మంత్రి లోకేష్ బాబు చేస్తున్న కషిని దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా కొనియాడారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో స్థానిక యువతకు మరింత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారనీ, ఆయన ఆకాంక్షలు నెరవేరేలా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

సాదా బైనామా భూములను రెగ్యులర్ చేయండి :సిపిఎం

సత్యవేడు: శ్రీసిటీ పారిశ్రామికవాడలో భూసేకరణ చేస్తున్న గ్రామాలలో సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన రైతులకు రెగ్యులర్ చేసి, ఆ తరువాత భూసేకరణ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామికవాడ పరిధిలో అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసిన రైతులు ఆన్‌లైన్‌లో తమ పేర్లు లేకపోవడం వల్ల భూపరిహారం పొందలేని పరిస్థితి ఏర్పడిందని, భూమి విక్రయించిన భూస్వాముల పేరుతో భూపరిహారం రావడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయండి

స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

స్మార్ట్ సిటీ నిధులతో నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గడువు లోపు నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న స్విమ్మింగ్ పూల్,, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిజైన్ స్టూడియో, గ్లో గార్డెన్, గరుడ వారధి తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో గురువారం ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ తో కలసి మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో ఏర్పాటు చేస్తున్న గ్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్ పనుల్లో ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ లో అన్ని విభాగాలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ ప్రకారం గదులు కేటాయించాలని అన్నారు. మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనులు కూడా ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, ఏఓ రాజశేఖర్, సిఎఫ్ఓ మల్లిఖార్జున, వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలి

శ్రీకాళహస్తిలో జర్నలిస్టుల ర్యాలీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలంటూ శ్రీకాళహస్తిలో జర్నలిస్టులు కదం తొక్కారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై సంఘీభావంగా గురువారం పట్టణ నాలుగు మాడ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించొద్దని నినదించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పహల్గామ్ ఘటనలో పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదులను మట్టుపెట్టడం హర్షించదగ్గ పరిణామమంటూ కొనియాడారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో సహా పెకలించేంతవరకు ఆపరేషన్ సిందూర్ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంలో కీలక భూమిక పోషించిన భారత ప్రభుత్వానికి, ఆర్మీకి ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలియజేశారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కార్తీక్ నాయుడు, వీఆర్వో ఈశ్వర్, సీనియర్ పాత్రికేయులు చంద్రయ్య, బాలచంద్ర, కాకి హరిబాబు, కామేష్, చంద్రశేఖర్, రఫీ, ధన శేఖర్, వెంకటేష్, జయశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సాంప్రదాయ వంటకాలు అందించాలి

టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ వంటకాలను అందించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోటళ్లలో పరిశుభ్రత, నిర్వహణ చక్కగా ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కోరారు. తిరుమలలోని ఆస్థానమండపంలో గురువారం హోటళ్ల నిర్వాహకులు, స్థానికులతో అదనపు ఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, భక్తుల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహార పదార్థాలను భక్తిశ్రద్ధలతో అందించాలన్నారు. తిరుమల యాత్ర భక్తులకు ఒక మధురానుభూతిని కల్పించాలన్నారు. హోటల్ నిర్వాహకులు చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల భక్తులు చాలా అసంతప్తితో వెళుతున్నారని చెప్పారు. హోటళ్ల యజమానులు చట్టబద్ధమైన నియమ నిబంధనలను పాటించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు. టీటీడీ ఆరోగ్య విభాగం ప్రతిరోజు చేయవలసిన పనులతో కూడిన చెక్లిస్ట్ అందిస్తుందని, దానిని తప్పకుండా పాటించాలన్నారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. తిరుమలలో మాతశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంతో పాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో 33 అన్నప్రసాద కౌంటర్లలో టీటీడీ నాణ్యమైన భోజనం అందిస్తోందన్నారు. అదేవిధంగా భగవంతుని సన్నిధిలోని హోటళ్ల యజమానులు మంచి తినుబండారాలు అందించాలన్నారు. భక్తుల ఆరోగ్యానికి హానికరమైన చైనీస్ వంటకాలను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. హోటళ్లలో నిర్వాహకులు, పనిచేసే సిబ్బంది సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తులకు సేవలందించాలని, ముఖ్యంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. హోటళ్లో వద్ద ట్రేడ్ లైసెన్స్, జిఎస్టి వంటి ధ్రువీకరణ పత్రాలను అధికారులకు కనిపించేలా డిస్ప్లే చేయాలన్నారు. భక్తులు డిజిటల్ పేమెంట్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. హోటల్ నిర్వహణ లైసెన్సును నిర్ణీత సమయంలో రెన్యువల్ చేసుకోవాలన్నారు. అన్ని దుకాణాలలో ధరల పట్టికను ప్రదర్శించాలని చెప్పారు. అనంతరం హోటళ్ల నిర్వాహకులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అదనపు ఈవోకి వివరించారు. దీనిపై ఆయన అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్, ఆరోగ్య విభాగం డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శాస్త్రి, విజిఓలు సదాలక్ష్మి, సురేంద్ర ఇతర అధికారులు, హోటళ్ల యజమానులు పాల్గొన్నారు.

రేపు 'రాబిన్‌హుడ్' టెలివిజన్ ప్రీమియర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

కుటుంబ కథతో పవన్ సాయి, అక్షిత, భావన ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్న సరికొత్త సీరియల్ ఘరానా మొగుడు ప్రారంభం కానుంది. యాక్షన్ ఎంటర్టైనర్ రాబిన్హుడ్ ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, డ్రామా జూనియర్స్ 8 మాతదినోత్సవ ప్రత్యేక ఎపిసోడ్ రాత్రి 9 గంటలకు, సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఆదివారం రాత్రి 9గంటలకు, సరికొత్త ధారావాహిక ఘరానా మొగుడు మే 12న ప్రారంభం కానుంది. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో నితిన్, దేవదత్త నాగే, శ్రీలీల,

వెంకీ కుడుముల దర్శకత్వంలో,నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈసినిమాలో నితిన్, శ్రీలీల, దేవదత్త నాగే, సిజ్జు, డేవిడ్ వార్నర్ ముఖ్యపాత్రలు పోషించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ని తప్పక చూడాలని పేర్కొన్నారు.

భక్తులకు అసౌకర్యం కల్పించొద్దు : ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి - తిరుపతి సిటి : గంగజాతర మూడవ రోజు బండ వేషంతో భక్తులు గంగమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం గంగమ్మ ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పెరగునున్న భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్స్ నిర్వహణపై ఈఓ జయకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో తాతయ్యగుంట గంగమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, ఆముదాల తులసీ, చంద్రారెడ్డి, జనసేన నాయకులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మకు భూమన సారె

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: గురువారం మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి వైసీపీ నాయకులతో కలసి తాతయ్యగుంట గంగమ్మకు సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లం రవిచంద్ర రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశి, కార్పొరేటర్ కోటేశ్వరమ్మ, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ కట్ట గోపియాదవ్, టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి:నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 11 నుండి 19వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు పదవ తేదీన అంకురార్పణం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 9.30 గంటల వరకు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, శాస్త్రోక్తంగా అంకురార్పణం జరుగనుంది.

'బండ' వేషంలో గంగమ్మ భక్తులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తాతయ్యగుంట గంగమ్మ జాతర మూడో రోజు భక్తులు బండ వేషంలో మొక్కులు తీర్చుకున్నారు. బొగ్గుతో నామాలు, బొట్టు పెట్టుకుని, వేప మండలతో గంగమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై దుకాణాలుపెట్టకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి భక్తులు వచ్చి, వెళ్ళే మార్గాల్లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అన్నారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో భక్తులు ఎక్కువగా వస్తారని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇందులో 24 గంటలు అన్ని శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. తాగునీరు అందుబాటులో ఉంచామని, మరుగు దొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని అన్నారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనానికి వచ్చి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. వద్ధులు, పిల్లలు, వికలాంగులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, కష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, తులసి కుమార్, ఆలయ ఈవో జయకుమార్, డీసీపీ మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉన్నారు. ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం గంగమ్మ ఆలయాన్ని పరిశీలించారు. క్యూలైన్ల నిర్వహణపై ఈవో జయకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. గంగమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మజ్జిగను ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునిక్రిష్ణా, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, ఆముదాల తులసి పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ప్రగతి సేవా సంస్థ సభ్యులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు నెల్లూరు నెట్ వర్క్ పాజిటివ్ ప్రెసిడెంట్ ధనూర్జ, ఆర్.ఎం.వో డాక్టర్ ప్రసన్న చేతుల మీదుగా 30 మందికి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, పయ్యావుల మురళి నాయుడు, ప్రభాకర్, మల్లికార్జున్, యశ్వంత్, మునిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మేరిగ మురళీధర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, అరుంధతి వాడ 6 వ వార్డుకు చెందిన పొలిపాటి విజయ్ కుమార్ (శ్రీ లైటింగ్స్) ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

తిరుపతి బహిరంగసభకు..

తిరుపతిలో జరుగుతున్న సిపిఎం సభకు బయల్దేరిన గూడూరు నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తిరుపతిలో జరుగుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర సమావేశాలలో పాల్గొనేందుకు గూడూరు నుండి సీపీఎం పార్టీ నాయకులు గురువారం బయలుదేరి వెళ్ళారు.

ఎమ్మెల్యే పిఏగా ప్రసన్న కుమార్



ప్రసన్న కుమార్‌కు నియామక పత్రం అందిస్తున్న జడ్పీ సిఈవో విద్యారమ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ సహాయకులు పి.దేవ ప్రసన్న కుమార్, గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్‌కు వ్యక్తిగత సహాయకులుగా నియమితులయ్యారు. గతంలో కూడా ఈయన ఎమ్మెల్యే పిఏగా పనిచేశారు. ఈ మేరకు నెల్లూరు జడ్పీ సిఈవో విద్యా రమ నుండి ఉత్తర్వులు అందుకున్నారు.

గుడిమల్లం ఆలయ హుండీ లెక్కింపు

హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఫణిరాజసేన, ఏర్పేడు ఎఎస్ఐ

ప్రజాశక్తి- ఏర్పేడు : గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. తిరుపతి దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఫణిరాజసేన, ఏర్పేడు ఏఎస్ఐల సమక్షంలో కార్యనిర్వాహణాధికారి కే.రామచంద్రారెడ్డి సారధ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గడచిన 42 రోజులకు రూ. 2,68,560 ఆదాయం వచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు పరిధిలో పలుచోట్ల వర్షం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిసర ప్రాంతాలలో గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 37 డిగ్రీల ఎండ తీవ్రత ఉండగా, సాయంత్రం 3 గంటల నుంచి ఎటువంటి ఈదురుగాలు లేకుండా సుమారు గంటకు పైగా వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఈ నేపథ్యంలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అకాల వర్షాలతో పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని అప్రమత్తం చేశారు.

అండర్ బ్రిడ్జ్‌లో ఇరుక్కున్న కంటైనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, ఎంబి రోడ్‌లోని, రైల్వే అండర్ బ్రిడ్జిలో గురువారం మధ్యాహ్నం ఓ కంటైనర్ ఎత్తు ఎక్కువగా ఉండటంతో ఇరుక్కుపోయింది. దీంతో కంటైనర్ ముందుకు వెళ్లలేకపోయింది. బిడ్జి కింద చాలాసేపు ట్రాఫిక్ జామ్ అయింది. నిత్యం రద్దీగా ఉంటే ఈ దారిలో కంటెయినర్ ఇరుక్కుపోవడంతో వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు. ఇలాంటి సమస్యలు భవిష్యత్‌లో తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు బ్రిడ్జి బయట సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నీరు ఇలా.. పోయేది ఎలా?

పుత్తూరు పట్టణంలో అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ.. 'పన్నులు సకాలంలో చెల్లించండి.. సమస్యలు చెప్పొద్దండి..!' మున్సిపాలిటీ అధికారుల తీరు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలో మున్సిపాలిటీ పనితీరు రోజు రోజుకు అధ్వాన్నంగా మారుతోంది. ఎక్కడబడితే అక్కడ చెత్త పేరుకు పోతోంది. రెండు రోజులకు ఒకసారి, చెత్త ఎత్తేవారు వస్తారు. చెత్త ఎత్తితే ఎత్తొచ్చు.. ఎత్తకపోవచ్చు అని స్థానికులు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కార్వేటి నగరం రోడ్డు కృష్ణానగర్, జెండామాను వీధి జంక్షన్ల వద్ద మురికి కాల్వ నిండి పొంగి పొర్లుతోంది. వారం రోజులైనా కాలువల్లో పేరుకుపోయిన చెత్త తీసిన పాపాన పోలేదని కాలనీ వాసులు మండిపడుతున్నారు. చిన్నపాటి వర్షానికే చెరువుని తలపించే రీతిలో రోడ్లపై నీరు, డ్రైనేజీ నీరు కలిసి

వెళ్లడంతో, ప్రజలు దుర్వాసన భరిస్తూ ఆ నీటిలోనే నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనింది. మున్సిపల్ అధికారులు వర్షం నీరు, మురికి నీరు డ్రైనేజీ కాలువ ద్వారా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా, మున్సిపల్ అధికారులు మాత్రం పన్నులు సకాలంలో చెల్లించండి.. పురపాలక సంఘం అభివృద్ధికి సంహరించండి అని కోరుతున్నారే తప్ప, సమస్యలను పరిష్కారించడంలో శ్రద్ధ చూపలేకపోతున్నారని స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు స్పందించి అధికారులతో డ్రైనేజి వ్యవస్థ మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సిపిఎం భారీ ర్యాలీ ప్రదర్శన

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశ సందర్భంగా ర్యాలీ ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

వివిధ నేతల చిత్రపటాల ప్రదర్శిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా గురువారం సాయంత్రం ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం వద్ద సిపిఎం కార్యకర్తలు, నాయకులు రెడ్ షర్ట్ ధరించి భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ముందుగా ర్యాలీని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కందరపు మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ శ్రేణులు భగత్ సింగ్, పుచ్చలపల్లి సుందరయ్య, అల్లూరి సీతారామరాజు, స్టాలిన్, క్యూబా మాజీ అధ్యక్షుడు ఫెడరల్ క్యాస్ట్రో, చేగువేరా, సీతారాం ఏచూరి, మావో, లెనిన్ ఫోటోలను ప్రదర్శనగా తీసుకోరాటం జరిగింది. ఈ ర్యాలీ ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం నుంచి తిరుమల బైపాస్ రోడ్డు నుండి తుడా రోడ్డు మీదుగా కచ్చపి ఆడిటోరియంకి చేరుకుంది. పెద్ద సంఖ్యలో సిపిఎం పార్టీ నేతలు ఈ ర్యాలీ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, సిపిఎం జిల్లాకార్యదర్శి వి.నాగరాజు, జిల్లా నాయకులు పుల్లయ్య, ఎస్ జయచంద్ర, టి.సుబ్రమణ్యం, పి.సాయి లక్ష్మి, ఆర్.లక్ష్మి, సిపిఎం నగర కార్యదర్శి పి.వేణు, బుజ్జమ్మ, జయంతి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతున్న వడ్డీపట్టి చెంగయ్య

ప్రజాశక్తి -వెంకటగిరి టౌన్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్మికులు వెంకటగిరి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు గత 17 రోజుల సమ్మె ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని, చెత్త వాహనాల డ్రైవర్లకు జివో 36 ప్రకారం రూ.24,500 వేతనం ఇవ్వాలని, కార్మికులపై రామారావు కక్ష సాధింపు చర్యలు ఆపాలని నినాదాలు చేశారు. మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కార్మికుల సమస్యలపై చర్చించి స్పష్టమైన హామీ ఇచ్చారు. రామారావు కక్ష సాధింపు చర్యలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎవి రమణ స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించామన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు యం.వి.రమణ, యూనియన్ జాయింట్ సెక్రటరి పెంచలయ్య, అధ్యక్షులు సుబ్బయ్య, కార్యదర్శి ప్రసాద్, సుబ్రహ్మణ్యం, రాజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార ఉత్పత్తులు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి జిల్లా, పుత్తూరు మండలం, కళ్యాణపురం ఎస్టీ కాలనీ, గోపాలకృష్ణాపురం ఎస్టీ కాలనీల్లో డిఎన్టి సంఘాల సభ్యులు కేంద్ర సాంఘిక, సాధికారత సంక్షేమ శాఖ పరిధిలోని డిఎన్టి బోర్డు, ఎన్ఎస్ఎఫ్‌డిసి అండ్ ఎన్ఐఎంఎస్ఎంఎ సంయుక్త సహకారంతో వ్యాపార ఉత్పత్తుల షాపులను (ఫినాయిల్ తయారీ, పిండి రుబ్బే మిషన్, చిల్లర అంగడి, టిఫిన్ సెంటర్, కూరగాయల వ్యాపారం) గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిఎన్టి సీడ్స్ ప్రాజెక్ట్ సీనియర్ ఆఫీసర్ సూర్య ప్రకాష్ గౌడ్ విచ్చేసి షాపులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిఎన్టి బోర్డు ద్వారా సంచార జాతులు సంచార తెగల కులాల వారు ఏర్పాటు చేసుకున్న మహిళా సంఘాల సభ్యులకు ఇటీవల బ్యాంకుల ద్వారా రెవలింగ్ ఫండ్ పంపిణీ జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరివర్తన సేవా సంస్థ కార్యకర్తలు వెంకటలక్ష్మి, నాగమణి డిసిపి భారతి, సీసీపీలు, డిఎన్టి సంఘాలు లీడర్లు పాల్గొన్నారు.

సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: 44వ డివిజన్ మధురానగర్‌లో 36.65 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు. ఆయనకు జనసేన కార్పొరేటర్ వరికుంట్ల నారాయణ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నగరంలోని రోడ్ల ప్యాచ్ వర్కలను పూర్తి చేసినట్లు తెలిపారు. గత పాలకుల తీరుతో మున్సిపల్ కార్పోరేషన్ అప్పుల కుప్పగా మారిందని ఆరోపించారు. తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి లోకేష్‌లు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. కాగా నర్సరీ రోడ్డు ఆక్రమణలతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. రోడ్డును పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఎస్ఈ శ్యామ్ సుందర్, ఎంఈ గోమతి, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

లోకేష్‌కు ఊరందూరు వద్ద ఘన స్వాగతం

మంత్రి లోకేష్‌తో సెల్ఫీ దిగుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి : వివిధ ఎలక్ట్రానిక్ పరిశ్రమల స్థాపన కోసం శ్రీ సిటీకి విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు గురువారం ఘన స్వాగతం లభించింది. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్ పరిశ్రమకు భూమి పూజ చేసిన అనంతరం రేణిగుంట విమానాశ్రయానికి తిరుగు ప్రయాణమైన మంత్రి లోకేష్‌కు ఊరందూరు వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. అశేషంగా వచ్చిన అభిమానులు, టిడిపి కార్యకర్తల సమక్షంలో గజమాలవేసి సత్కరించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో మీకు మీరే సాటి అంటూ బొజ్జల కొనియాడారు. అనంతరం వీడ్కోలు పలికారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అంతర్జాతీయ రెడ్ క్రాస్ డే సందర్భంగా గురువారం తొట్టంబేడు మండలం, బోనుపల్లిలో ఎంజీఎం, తిరుపతి రెడ్ క్రాస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు 200 మంది హాజరై ఆరోగ్య సంబంధిత సలహాలు, మందులు ఉచితంగా పొందారు. ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జిందాల్ పవర్, సింహపురి సంస్థల ఆధ్వర్యంలో ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్ క్రాస్ సంస్థ ట్రెజరర్ జీవో సుబ్బారావు సభ్యులు సుధీర్, అజయ్ కుమార్, కృష్ణకుమార్, గుండె వైద్య నిపుణులు వివేక్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సదాశివేశ్వరుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ డి.ఎస్ గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బిసిఆర్ యుగంధర్, మాజీ వైస్ చైర్మన్ ఏ ఆనంద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యువత సోమరితనం వీడాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ భవానీనగర్ సర్కిల్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు. 16 ఎంఎన్ సి కంపెనీలు, ఏడు వందల ఉద్యోగాలు కోసం జాబ్ మేళాలో ఇంటర్వూలు నిర్వహించి, ఎంపికైన యువతకు ధృవ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చారన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో మెగా జాబ్ మెళాలను స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ నిర్వహిస్తోందని చెప్పారు. తిరుపతిలో ఇప్పటి వరకు 14 మినీ జాబ్ మేళాలు నిర్వహించి 615 మందికి ఉద్యోగాలను స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ కల్పించిందని తెలిపారు. తిరుపతిని విశాఖపట్నం, విజయవాడలకు దీటుగా అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు కట్టుబడి ఉన్నారని చెప్పారు. యువత మెగా జాబ్

మెగా జాబ్ మేళా నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

మెళాలో ఉద్యోగం లభించకపోతే నిరాశ చెందకుండా తిరిగి ప్రయత్నించాలని కోరారు. అలాగే స్థోమతను బట్టి వ్యాపారం ప్రారంభించి కొనసాగిస్తే, ఉద్యోగులకన్నా అధికమొత్తం సంపాదించవచ్చని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత జ్ఞానాన్ని పెంచుకుని కష్టపడితే విజయం ఖాయంగా లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా, కొత్త కంపెనీలను తీసుకురాకపోగా, ఉన్నవాటిని ఇతర రాష్ట్రాలకు వెళ్ళగొట్టారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలిపేందుకు ప్రభుత్వ కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ జిల్లా అధికారి లోకనాథం, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, బిజేపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, గీతం స్కూల్స్ యజమాని తమ్మినేని వెంకటేశ్వర రావు, జనసేన నాయకులు రాజా రెడ్డి, దేవర మనోహర్, ఆర్కాట్ కృష్ణప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

పొగాకుతో కేన్సర్ ముప్పు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారికి కేన్సర్ ముప్పు ఉందని డక్కిలి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ బిందు ప్రియాంక తెలిపారు. తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం డక్కిలి మండలం డక్కిలి పిహెచ్ సిలోని శ్రీపురం, లింగసముద్రం గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

IN THE COURT OF THE JUNIOUR CIVIL JUDGE AT SATHYAVEDU
I.A.No. 233/2024
O.S.No. 38/2023
Between:-K.V. Dorairajan **...Petitioner/Plaintiff**
And :- N. Nagarathnamma
...Respondent/Defendant
Notice
TO: Respondent N. Nagarathnamma, W/o Venkatesh, Door No.3-77 Bazaar Street, Nagalapuram Town and Mandal, Tirupati District, A.P.,
Petitioner has filed petition U/O 34 Rule 5 (3) of C.P.C to pass a final decree in the above matter. If you have got any objection you may appear before this Court at 10-30 A.M. on 16-05-2025 either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided ex parte.
By order of the court
D. MUNISEKHAR, B.A., B.L.,
Advocate,
Sathyavedu.
Cell No.9441304205

ఏలుమలైరెడ్డికి చెవిరెడ్డి కుటుంబ సభ్యుల నివాళి

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కీరకట్టు రామచంద్రారెడ్డి తండ్రి కీరకట్టు ఏలుమలై రెడ్డి అనారోగ్య కారణాలతో బుధవారం రాత్రి మృతి చెందారు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి, చంద్రగిరి నియోజకవర్గ వైసిపి బాధ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం తిరుచానూరుకు చేరుకొని ఏలుమలై రెడ్డి భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచి రామచంద్రారెడ్డిని, ఎంపీటీసీ సభ్యులు నరేష్ రెడ్డిని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్, ఎడిఫై విద్యాసంస్థల వ్యవస్థాపకులు ప్రణీత్‌లున్నారు.

సీఐ చొరవతో ట్రాఫిక్ క్లియర్

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట అర్బన్ సీఐగా జయచంద్ర విధులు చేపట్టిన నాటినుండి రేణిగుంట పట్టణంపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి సమస్యల పరిష్కార దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఐ దృష్టికి పట్టణంలో విచ్చలవిడిగా వాహనాలను పార్కింగ్ చేస్తున్న విషయాన్ని స్థానికులు ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఐ ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. పోలీసులకు దిశా నిర్దేశం చేస్తూ పురవీధుల్లో ఎక్కడ కూడా విచ్చలవిడిగా వాహనాలను పార్కింగ్ చేయకుండా క్రమబద్ధీకరిస్తూ పటిష్ట చర్యలు చేపట్టారు. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా పట్టణంలోని బస్టాండ్ కూడలి, పోస్ట్ ఆఫీస్ వీధి, ఫ్లైఓవర్ సర్కిల్,, ఎన్టీఆర్ సర్కిల్ కూడలిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమయిదని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడీ చార్టులు తెలుగులో ఏర్పాటు చేయండి.. మంత్రికి వినతి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్ : రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల కోసం అక్షరాభ్యాసం నేర్పించే చార్టులన్నీ ఆంగ్లంలో ఉన్నందున, తెలుగు విద్యార్థుల కోసం మాతృభాష తెలుగులో కూడా చార్టులను ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా రచయితల సంఘం తదితర 11 భాషా సాహిత్య సంఘాల తరపున టెంకాయల దామోదరం, డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్‌లు రాష్ట్రమంత్రి నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అలాగే గత ప్రభుత్వం రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేయడానికి వినియోగించిన వాహనాలు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నందున వాటిని కూడా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ బడులకు విద్యార్థులను తరలించేందుకు అనువుగా మార్పు చేసి వినియోగించుకోవలసిందిగా వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ వినతులను పరిశీలించిన మంత్రి నారా లోకేష్ అంగన్వాడీ కేంద్రాలలో తెలుగు చార్టుల ఏర్పాటు గురించి సంబంధిత స్త్రీ శిశు శాఖ మంత్రికి తెలియజేస్తానని సానుకూలంగా స్పందించారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరు పేట, జిఎన్‌టి రోడ్‌లో కొలువైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో జరుగుతున్న ఆరాధనా మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు గురువారం గోవిందమ్మ, వీరబ్రహ్మేంద్రస్వాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవముగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టేటి పెరుమాళ్ దంపతులు, చిట్టేటి రామదాస్ దంపతులు, చిట్టేటి విజయకుమార్, కమిటీ గౌరవాధ్యక్షులు మాధవాచారి, వాకిచర్ల రమేష్, నూలేటి రమణయ్య, బట్టా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ విజయవాడ
యఫ్.ఏ.నెం. 748 ఆఫ్ 2024
మధ్య
పెర్మూర్ పితాంబరం మరియు మరొకరు
...పిటీషనర్స్/అప్పీలెంట్స్
వర్సెస్
ముత్తూట్ మనీ లిమిటెడ్ తరుపున బ్రాంచ్ మేనేజర్ ...రెస్పాండెంటు/ఆపోజిట్ పార్టీ
నోటీసు
టు
రెస్పాండెంటు:
ముత్తూట్ మనీ లిమిటెడ్ తరుపున బ్రాంచ్ మేనేజర్, రిజిష్టర్డు కార్యాలయం, డోర్ నెం.19-8-85/1బి, 1వ ఫ్లోర్, ఫిన్‌కేర్ బ్యాంక్ పైన, అన్నమయ్య సర్కిల్ ప్రక్కన, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501.
IA/385/2025 లోని రాష్ట్ర కమీషన్ ఆదేశాల ప్రకారం ఈ నోటీసు మీకు జారీచేయబడినది.
పైతెలిపిన పిటీషనర్లు అయిన శ్రీ పెర్మూర్ పితాంబరం మరియు మరొకరు, మహారాజశ్రీ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమీషన్-I, చిత్తూరులో CC/14/2023 ఇచ్చిన ఉత్తర్వులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడలో పై నెంబరు పిటీషన్‌ను FA/748/2024 పైపిటీషనర్లు దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీయొక్క హాజరు కొరకు **తేది. 26-05-2025**కి వాయిదా అయివున్నది. కావున పై తెలిపిన **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, అశోక్‌నగర్, విజయవాడ** నందు **తేది.26-05-2025 ఉ॥గం॥10.30 ని॥**లకు మీరు స్వయంగాగానీ లేదా మీ తరుపున న్యాయవాది గారి ద్వారాగాని హాజరై మీ యొక్క అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పైపిటీషన్ మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
MANNE HARI BABU, Advocate
#27-6-84, Sri Krishna Estate, Governorpet
Vijayawada. **Cell: 9440482681**